పూర్వజన్మలో చేసిన కర్మనుబట్టి ఆ ఇంట్లో సిద్ధమయ్యాము. ఆ ఇంట్లోకి వచ్చాక కుటుంబ సభ్యులపట్ల మన డ్యూటీ మనం చెయ్యాలి కాని బంధం పెట్టుకోకూడదు.

పూర్వజన్మలో నువ్వు చేసిన కర్మనుబట్టి వచ్చిన దోషం లోపల స్టోర్ అయ్యి అలా ఉండిపోతుంది. వాటినే సీక్రెట్‌బర్డెన్స్ అంటారు. అది నువ్వు రిపీట్ చెయ్యకపోయినా నీ లోపల ఆ వాసన ఉంటుంది. కిరసనాయిలు సీసాను నువ్వు శుభ్రంగా కడిగినా కిరసనాయిలు వాసనపోదు, పదిరోజులు ఎండబెడితే ఆవాసన పోతుంది కాని కడగటం వలన ఆ వాసన పోదు. గురువు చేసే పని ఏమిటి అంటే నీలో ఉన్న సీక్రెట్‌బర్డెన్స్‌ను ఎండబెడతాడు. అలా ఎండబెట్టేటప్పుడు నీకు బాధ ఉంటుంది. నీకు బాధ ఉంది అని వదిలేస్తే స్వరూపజ్ఞానం పొందకుండా అవి నీకు అడ్డువస్తాయి. నీ అంతట నువ్వు వాటిని ఎండబెట్టుకోలేవు. ఆ సీక్రెట్‌బర్డెన్స్‌ను ఎండబెట్టేవాడే గురువు. గాంధీగారు ఏమని చెప్పారు అంటే బాహ్యంగా ఇప్పుడు నాలో ఏమీ చెడ్డలేదు. పూర్వజన్మలనుండి వచ్చిన వాసనలు నాలోపల ఉన్నాయి. మీరు నన్ను మహాత్ముడు అంటున్నారుకాని నాలోపల కొన్ని వాసనలు ఉన్నాయి. ఆ వాసనలు అన్నీ పోతేగాని నేను ముక్తిని పొందలేను. మీరు అందరూ నన్ను మహాత్ముడు అనవచ్చు అంతమాత్రంచేత మీరు భగవంతుడిని మోసం చేయగలరా? భగవంతుడు నాకు మోక్షం ఇవ్వాలి కాని మీరందరూ కలసి నాకు మోక్షం ఇవ్వగలరా? అన్నారు. పాలకొల్లులో ఒక షావుకారు ఎప్పుడో ఏభై ఏళ్ళకిందట ఒకడిని చంపేసి వాళ్ళ దొడ్డిలో కప్పెట్టేసారు. అది ఇప్పటి వరకు కూడా ఎవరికి తెలియదు అని ఆయన నాతో చెప్పారు. అది ఎవరికీ తెలియదు కాని ఎప్పుడైనా జ్ఞాపకం వచ్చినప్పుడు బాధ వస్తోంది అని చెప్పారు. ఇతరులకు తెలియకపోయినా వాడిని చంపేసాను అనే తలంపు ఆయన హృదయంలో ఉంది కదా దానినే సీక్రెట్‌బర్డెన్ అంటారు. సీక్రెట్‌బర్డెన్స్ ఇతరులకు చెప్పటంవలన విషయచింతన అవుతుంది కదా అని అడుగుతున్నారు. అది నువ్వు ఇతరులకు చెప్పటం, చెప్పకపోవటం ముఖ్యంకాదు. వాటిని మర్చిపోవాలి. అయితే బుద్ధుడికి, మనకి తేడా ఏమిటి అంటే ఆయనకు కనీసం జ్ఞాపకం రావు. ఎందుచేతనంటే అక్కడ దేహవాసన, లోకవాసన లేవు. ఈ రెండూ పోతే సీక్రెట్‌బర్డెన్స్ పోతాయి. మనకు సీక్రెట్‌బర్డెన్స్ జ్ఞాపకం వస్తున్నాయి కాబట్టి వాటిని మర్చిపోమని చెపుతున్నారు. సీక్రెట్‌బర్డెన్స్ ఉన్నంతసేపు ఎవడికీ మోక్షంరాదు.





ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 20 సంచిక : 12 ఆగష్టు 2015

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక
పేజీలు : 12
గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)
చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 12/-
చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥
పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....
14-06-2015
జిన్నూరు

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 14-06-2015 జిన్నూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మీ హృదయంలో ఉన్న సత్యం, మీ హృదయంలో ఉన్న నిజం, మీ హృదయంలో ఉన్న ఆనందం, మీ హృదయంలో ఉన్న మరణంలేని స్థితి తప్పించి ఏదీ నిజంకాదు. మన హృదయంలో ఉన్న నిజాన్ని మనం తెలుసుకొనేవరకు నిజంకానిదానిని నిజం అనుకోవటం మనం మానలేము. జీవితంలో హెచ్చుతగ్గులు ఉంటాయి. ధనవంతులు, పండితులు అందరూ సుఖపడిపోతున్నారు అని మనం అనుకొంటాము కాని వారికి ఉండే కష్టాలు వారికి ఉంటాయి. దుఃఖం అంటూ ప్రపంచంలో లేదు. మనకు ఇష్టంలేని తలంపులు వస్తూ ఉంటే దుఃఖం, ఇష్టమైన తలంపులు వస్తూ ఉంటే సంతోషం. జీవితంలో తలంపులు తప్పించి ఏమీలేదు. ప్రారబ్దాన్నిబట్టి మనకు దేహం వచ్చింది. మనం అనుభవించవలసిన ప్రారబ్దం ఏమీ లేకపోతే దేహంరాదు. ప్రారబ్దాన్ని ఎంజాయ్‌చెయ్యి అదే పోతుంది అని ఆచార్యులవారు చెప్పారు. మీ జీవితంలో కష్టాలు వస్తూ ఉంటే అదేమిటి ఇటువంటి కష్టాలు వస్తున్నాయి అని అనుకోవద్దు. పాయసాన్ని నోటిలో పోసుకున్నట్లు ప్రారబ్దాన్ని ఎంజాయ్ చెయ్యండి, ఆ ప్రారబ్దం అంతా ఖర్చు అయిపోతుంది అని చెప్పారు. దీనికి భగవాన్ కొంచెం అడ్వాన్స్ అయ్యి చెప్పారు. భగవాన్ ఏమన్నారు అంటే అసలు ప్రారబ్దం అనుభవించేవాడు కర్త నీలో ఉండాలి కదా. వాడు ఉన్నాడని నీవు అనుకొంటున్నావు. నిజంగా వాడు లేడు.

వాడు లేడని నీకు తెలిస్తే ఇంక ప్రారబ్దం లేదు. ఫలానా శరీరం నేను, ఫలానా పేరు నాది ఇలా అనుకోవటం వలన నీకు కర్తృత్వం ఏర్పడుతోంది. కర్తృత్వబుద్ధి వలన దుఃఖం వస్తుంది. కర్తృత్వబుద్ధిలో నుండి ఎవడైతే నిన్ను విడుదలచేస్తాడో వాడే గురువు, వాడే జ్ఞాని, వాడే భగవంతుడు. నీ శరీరానికి రోగం వస్తే నువ్వు డాక్టరు దగ్గరకు వెళతావు. నీ మనస్సుకి అశాంతి వస్తే, నీ మనస్సుకు క్షోభ వస్తే దానికి కూడా ఒక డాక్టరు ఉన్నాడు, ఆయనే గురువు, ఆయనే ఈశ్వరుడు.

అసహనం, అవినయం ఈ రెండూ మనల్ని మన స్వరూపానికి దూరం చేస్తాయి. జీవితంలో మనం సహనం నేర్చుకోవాలి. జీవితంలో అనేక సంఘటనలు జరుగుతాయి. దేహం యొక్క ప్రారబ్ధం అనుభవించేటప్పుడు అనేక కష్టమైన సమస్యలు నీకు ఎదురవుతాయి. బుద్ధుడు ఏమి చెప్పాడు అంటే మీకు సహనం కనుక లేకపోతే మీకు ఇష్టంలేని సంఘటనలు జరిగినప్పుడు చేదుగా ఉంటాయి, అవి మీకు వికారం కలుగజేస్తాయి. మీకు సహనం కనుక ఉంటే అదే సంఘటన, అది మీకు ఇష్టంలేని సంఘటన అయినా సరే అది చాలా తియ్యగా ఉంటుంది, మధురంగా ఉంటుంది. జ్ఞానం అంటే పుస్తకజన్యజ్ఞానం కాదు, పాండిత్యం కాదు. దేహానికి, ఇంద్రియాలకీ, మనస్సుకీ, చావుపుట్టుకలకీ సంబంధం లేకుండా ఒక సద్వస్తువు నీ హృదయంలో ఉంది. ఆ వస్తువు ఎలాగ ఉందో నువ్వు కూడా అలాగ ఉండగలిగితే అది జ్ఞానం. ఏవో పుస్తకాలు చదివి మాకు జ్ఞానం వచ్చేసింది అనుకొంటే అది చాలా ప్రమాదం. పుస్తకాలు ఇన్ఫర్మేషన్ చెబుతాయి. మనం కాశీ వెళ్ళాలి అనుకొంటే ఎలా వెళ్ళాలో పుస్తకం చెబుతుంది కాని మనమే ప్రయాణం చెయ్యాలి. మీరు భగవంతుడిని స్మరించినా, ఆయనను ధ్యానం చేసినా, పాటలు పాడుకొంటున్నా మీ లోపల ఏ బలహీనతలు ఉన్నాయో మీరు చూసుకోవాలి. మన శరీరాన్ని స్కేనింగ్ చేస్తేనే కాని అందులో ఉన్న కొన్ని రోగాలు మనకు తెలియదు. అలాగే మన మనస్సులో ఏముంది? మనలో ఉన్న బలహీనతలు ఏమిటి అని మన మనస్సును మనం స్కానింగ్ చేసుకోవాలి. పూర్వజన్మల నుండి వచ్చిన బలహీనతలు మనలో ఉంటాయి. అవి ఎందుకు ఉన్నాయి అని మనం బాధపడకూడదు. ఆ బలహీనతలనుండి విడుదల పొందటానికి మనం ప్రయత్నం చేయాలి. కేవలం మీ ప్రయత్నం వలన, మీ అంతట మీరు వాటిలో నుండి విడుదల పొందలేరు. దానికి గురువు అనుగ్రహం







నిర్వాణస్థితిని పొందేవరకు, పరిపూర్ణమైన శాంతిని, ఆనందాన్ని పొందేవరకు, నూటికి నూరుపాళ్ళు వాసనాక్షయం అయ్యేవరకు మిమ్మల్ని విడిచిపెట్టడు. మీరు ఏ శరీరంలో ఉన్నా గురువు ఏ స్థితిలో ఉన్నాడో ఆ స్థితిని పొందేవరకు మిమ్మల్ని వెంటాడుతాడు, వాడు గురువు. గురువుకు శరీరం ఉన్నప్పుడుకూడా శరీరం లేనివాడితో సమానము. అయితే మనకు శరీరం ఉంది కాబట్టి ఆయనకూడా శరీరమాత్రుడు అనుకొంటాము. ఆయనకు శరీరం ఉన్నా ఆయన శరీరమాత్రుడు కాదు. ఆయనకు మనలాగే శరీరం ఉన్నా ఆయన ఎవడో ఆయనకు తెలుస్తూ ఉంటుంది. ఎవరయినా కొత్తవాళ్ళు ఆశ్రమానికి వచ్చినప్పుడు వీరెవరు, వారెవరు అని భగవాన్‌ను అడిగితే వారందరూ మనవాళ్ళే, మనవాళ్ళు కాకపోతే మన దగ్గరకు ఎందుకు వస్తారు అని చెప్పేవారు. వీరెవరు, వారెవరు అని అడగకండి, వచ్చినవారందరూ మనవారే, మనవారు కాకపోతే మన దగ్గరకు రారు, వారు మనవారు కాబట్టి మన దగ్గరకు వచ్చారు అన్నారు.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, జూన్ 2015 జిన్నూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

భగవంతుని అనుగ్రహం పొందటానికి మనం పెద్దయజ్ఞాలు, యాగాలు, తపస్సులు చేయనక్కరలేదు. చిన్నచిన్న పనులవల్లకూడా మనకు భగవదనుగ్రహం కలుగుతుంది, ఎక్కువ కష్టపడిపోనక్కరలేదు. మీ ఇంటిలో మామిడిపళ్ళు ఉన్నాయి అనుకో, ఎవరికైనా నాలుగుపళ్ళు ఇవ్వాలి అనుకున్నావు అనుకో, సర్వసాధారణంగా ఉన్నవాటిలో చెడ్డవి ఇస్తారు. పనికిరానివి, వడిలిపోయినవి ఇస్తారు. అది నరకానికి ద్వారం. అలాకాకుండా నీకు ఉన్న పళ్ళలో మంచివిచూసి వారికి ఇవ్వాలి. మనకు లేనివి ఎక్కడనుండి వస్తాయి. మనకు ఉన్న వాటిలో మంచివి ఇస్తే చాలు భగవదనుగ్రహానికి పాత్రులవుతాము, మోక్షానికి దారి కనిపిస్తుంది. కొంతమంది ఏ పని చేసినా కీర్తికోసం చేస్తారు, కీర్తి రాకపోతే చెయ్యరు. ప్రతీదానికి ఏదో గౌరవం సంపాదించాలి అని ఉంటుంది. ఆ కీర్తికాంక్షే పెద్ద బంధం. అన్ని బంధాలకంటే అది పెద్ద బంధం. కీర్తికాంక్ష చాలాబలంగా జీవుడిని బంధిస్తుంది. అది దేహబుద్ధిని, నామబుద్ధిని పెంచేస్తుంది. నీకు ఎక్కడైనా బంధం ఉంటే భయం వేస్తుంది, అశాంతి వచ్చితీరుతుంది. ఎవరూ ఎవరికీ ఏమీకారు అని ఆచార్యులవారు చెప్పారు. మనం

పని మౌనంతో చేసేస్తారు, మాట్లాడకూడదు అనికాదు. అంటే ఆపరేషన్ అంతా సైలెన్స్‌లోనే అయిపోతుంది. యితరుల చెవులకు వినబడనివ్వరు, యితరుల కళ్లకు కనబడనివ్వరు.

మేము మంత్రం చేసుకొంటున్నాము అని భగవాన్‌తో అంటే చేసుకోండి ఏదో ఎక్సర్‌సైజ్ ఉండాలి కదా. చాలామంది నడుస్తున్నారు, అది శరీరానికి ఎక్సర్‌సైజ్. అలాగే మనస్సులో మంత్రం చేసుకోండి, అది మనస్సుకు ఎక్సర్‌సైజ్ అన్నారు. ఆయన ప్రకృతిని దాటి ఉన్నాడు. నీ హృదయంలో ఉన్న నిజం నీకు అనుభవంలోనికి వచ్చినప్పుడు ఈ మంత్రాలు, తంత్రాలు, యాగాలు అవసరం లేదు. మన శరీరాలు ఇక్కడ ఉన్నా, మనకు కావలసినవారి శరీరాలు ఎక్కడో అమెరికాలో ఉన్నా వారితో మనకు మానసికఅనుబంధం ఉంటే వారు మన ప్రక్కన కూర్చొన్నట్లే. శరీరాలు దగ్గరగా ఉన్నా మనసులు దూరంగా ఉంటే దానివలన ప్రయోజనం ఏమీలేదు. కొంతమంది శరీరాలు దగ్గరగా ఉంటాయి. ఒకళ్లకి ఒకళ్లు గోతులు తీసుకొంటూఉంటారు. శరీరాలు దగ్గరగా ఉండి మానసిక అనుబంధం లేకుండా ఉండటం కంటే శరీరాలు దూరంగా ఉన్నా వారితో మనకు మానసిక అనుబంధం ఉంటే వారు మన పొరుగువాళ్ళే అయిఉన్నారు. నీ శ్రేయస్సుకోరేవాడు ఎక్కడో నీకు దూరంగా ఉన్నా వాడు నీ పొరుగువాడే.

గురువు అంటే శరీరం కాదు. గురువు అంటే చైతన్యం. మనం పూర్వజన్మలో చేసిన కర్మను బట్టి యింట్లో సభ్యులు సిద్ధమవుతారు. మన శరీరం చనిపోయినప్పుడు కటుంబసభ్యులతో ఉన్న సంబంధం తెగిపోతుంది కాని సంబంధం తెగనిది ఒక్క గురువుతో మాత్రమే. భగవాన్ ఎవరో మనకు ఎందుకు, ఆయన ఎక్కడ ఉన్నారో మనకు ఎందుకు, ఆయన ఏ కులమో మనకు ఎందుకు? ఆయన దగ్గరనుండి మనం శాంతిని పొందుతున్నాము. ఆయన దగ్గరనుండి మనం ఏమి పొందుతున్నాము అదే ముఖ్యం కాని మిగతా గొడవలు అనవసరం. గురువు ఏ స్థితిలో ఉన్నాడో, ఏ పరిపూర్ణమైన ఆనందం ఆయనకు అనుభవంలో ఉందో అది నీకు అనుభవంలోనికి వచ్చేవరకు వందలాది జన్మలు మిమ్మల్ని వెంటాడుతాడు వాడే గురువు. ఈ శరీరం చనిపోయి మరల మీరు ఎక్కడో శరీరం ధరించినా మీరు ఎక్కడ ఉన్నారో చూసుకొని ఆయనే మీ దగ్గరకు వస్తాడు. మీ వెంట పడతాడు. ఒకవేళ మీరు గురువును విడిచిపెట్టినా ఆయన మిమ్మల్ని విడిచిపెట్టడు.







తప్పనిసరిగా ఉండి తీరాలి. మీలో చాలా బలహీనతలు ఉండవచ్చు. కొన్ని పూర్వజన్మల నుండి వస్తాయి, కొన్ని సహవాసదోషాలనుబట్టి వస్తాయి. మా ఊరిలో మంచివారు ఎవరూ లేరండి సహవాసం చేయటానికి అంటే అడవిలో ఏనుగులా ఒంటరిగా బతుకు. నీకు ఉదయాన్నే తాగటానికి కాఫీ దొరకలేదని ఏండ్రిన్ తాగుతావా? తాగవు కదా! నీకు సత్పురుషులు దొరికితే వారితో సహవాసం చెయ్యి లేకపోతే ఒంటరిగా జీవించు అంతేగాని చెడు సహవాసాలు చెయ్యవద్దు.

భగవాన్ టీచింగ్ సుప్రీమ్. మీకు ఏదో జ్ఞాపకం వస్తుంది, ఎవరి గురించో తలపెట్టుకొంటారు, అక్కడనుండి దుఃఖపడతారు. ఎవరున్నారని బాధపడుతున్నావు. నీకంటే భిన్నంగా ఎవరైనా ఉంటే వారి గురించి నువ్వు బాధపడవచ్చు రెండో వస్తువే లేనప్పుడు ఇంక ఎవరి గురించి బాధపడతావు. నీకు మోహం ఎక్కడనుండి వస్తోంది? ద్వేషం ఎక్కడ నుండి వస్తోంది? నీకంటే భిన్నంగా ఎవరో ఉన్నారు అనుకొంటున్నావు నీకంటే వేరుగా ఎవరో ఉన్నారు అనుకొన్నప్పడు ద్వేషం వస్తుంది. మీరు నాకంటే వేరుగా లేరు అని నాకు అర్థమైతే మీమీద నాకు ద్వేషం రాదు. నువ్వు ఎవరి గురించి ఆలోచిస్తున్నావు. నీకంటే భిన్నంగా ఎవరైనా ఉన్నారా నువ్వు ఆలోచించటానికి అన్నారు భగవాన్. మన హృదయంలో శాంతి ఉంది. మన హృదయంలో సుఖం ఉంది. ఈ ప్రపంచంలో అనేక ఆకర్షణలు ఉన్నాయి. మనం ఏదో ఒక ఆకర్షణకు గురి అయ్యి మన హృదయంలో సహజంగా ఉన్న శాంతిని పోగొట్టుకొంటున్నాము అని మిల్టన్ చెప్పాడు. మీరు ఏదైనా ఒక మనిషి గురించి ఆలోచించేటప్పుడు వాడి రంగు ఏమిటి? వాడి కులం ఏమిటి? వాడు ఏ దేశస్థుడు? ఇటువంటివి ఆలోచించకూడదు. వాడి శరీరం ఎలా ఉంది? వాడి మనస్సు ఎలా ఉంది? అనే గొడవ వద్దు. వాడు హృదయంలో ఎలా ఉన్నాడో చూసి ఆ మనిషిని అంచనా కట్టాలి కాని వాడి చదువునుబట్టిగాని, అధికారాన్నిబట్టిగాని బాహ్యపరిస్థితులను బట్టిగాని ఆ మనిషికి విలువ కట్టవద్దు. మీరు ఏ బలహీనతలోనుండి అయినా బయటకు రావచ్చు కాని కీర్తి కాంక్షలో నుండి బయటకు రావటం కష్టం అని మిల్టన్ చెప్పాడు. ప్రతీవాడు గౌరవం కోరుకొంటాడు అందుచేత కీర్తి కాంక్షలో నుండి మనిషి బయటకు రావటం చాలా కష్టం అని చెప్పారు. ఎవరో మనల్ని బంధించటం లేదు. మనకు ఒక దేహం ఉంది, దానికి ఒక

పేరు ఉంది. మన దేహము, మన నామము మనలను బంధిస్తున్నాయి. ఈ దేహబుద్ధిలో నుండి, నామబుద్ధిలోనుండి విడుదల పొందకపోతే మనస్సు చల్లబడదు, మీకు శాంతి లేదు. మనస్సు అణగకపోతే, మీకు శాంతి లేకపోతే ఈ ప్రవచనాలు ఎందుకు? వీటి ప్రయోజనం ఏమిటి?

మీకు ధనం లేకపోతే ధనం సంపాదించుకోవాలి. చదువు లేకపోతే చదువుకోవాలి. కాని దయ అనేది మీరు సంపాదించుకోనక్కరలేదు. మీకు జ్ఞానం కనుక ఉంటే దయ అనేది అక్కడ సహజంగానే ఉంటుంది. కొంతమంది ఎలా ఉంటారు అంటే అప్పటిదాకా మనతో స్నేహంగానే ఉంటారు మనకు ఏదైనా కష్టం వస్తే విడిచిపెట్టి పారిపోతారు, వారు స్నేహితులు కాదు. కొంతమంది శరీరాలు స్మశానంకు వెళ్ళేవరకు పరిస్థితులు ఎలా ఉన్నా కూడా స్నేహంగానే ఉంటారు. ధుర్యోధనుడు దుర్మార్గుడు వాడితో స్నేహం ఎందుకు చేస్తున్నావు అని కర్ణుడితో కొంతమంది అంటారు. కర్ణుడు ఏమన్నాడు అంటే వాడు దుర్మార్గుడు అయి ఉండవచ్చు, నన్ను ఎవరు ఆదరించనపుడు వాడు ఆదరించి అన్నం పెట్టాడు, రాజ్యం ఇచ్చాడు. వాడు చెడ్డవాడని మీరు ఏదో చెపితే నేను విడిచిపెట్టేస్తే అది ద్రోహం. వాడితో స్నేహం మానకపోతే నువ్వు మరణిస్తావు అంటున్నారు అయితే ఇద్దరం కలిసే మరణిస్తాము అని చెప్పాడు, అది స్నేహం. మీకు ఒక మహాత్ముడితోటి, జ్ఞానితోటి స్నేహం కలిగితే దయ అనేది సహజంగానే వస్తుంది, ఆనందం సహజంగానే వస్తుంది. అవి జ్ఞానికి సహజలక్షణాలు, జ్ఞాని వాటిని సంపాదించుకోనక్కరలేదు. మీ శరీరం మరణించినా మీ హృదయంలో మరణం లేని వస్తువు ఒకటి ఉంది. అక్కడికి తీసుకొనిపోయేవాడే గురువు. మీ శరీరానికి మృత్యువు రాకముందే, మృత్యువు లేకుండా సహజంగా ఉన్న వస్తువు దగ్గరకు మిమ్మల్ని చేర్చేవాడే గురువు. అది తప్పించి మీకు ఏదైనా చిల్లర విషయాలు చెపుతూ ఉంటే వాడు గురువు కాదు, వాడు రాక్షసుడు. ఏదో వారికి రోగం తగ్గిపోయింది, వీరికి అధికారం వచ్చింది అని ఇటువంటి చిల్లర విషయాలు, మహిమలు అవన్నీ మీరు పట్టించుకోవద్దు. మీరు గమ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మీ శరీరయాత్రకు సరిపడ పనులు ఏవో మీరు చేసుకోండి. మీ గమ్యం మటుకు మీరు హృదయాకారం చెందాలి. నది వెళ్ళి సముద్రంలో ఎలా కలుస్తుందో అలాగ మీ మనస్సు వెళ్ళి హృదయంలో లయమవ్వాలి. మీకు ద్వేషం ఉంటే, మీకు కోపం ఉంటే, మీరు







నువ్వు మాట్లాడేది? అవసరం ఉండి మాట్లాడుతున్నావా? లేకపోతే నీ గొప్పతనం బయటికి చెప్పటానికి మాట్లాడుతున్నావా? లేకపోతే నీ అహంకారం వ్యక్తమవ్వటానికి మాట్లాడుతున్నావా? ఎందుకు మాట్లాడుతున్నావు? రేపు ఉదయం మొదలు సాయంత్రందాకా ఇది కొంటు చేసుకోండి. ఒక మనిషి మాట్లాడేటప్పడు వాడు అవసరం ఉండి మాట్లాడుతున్నాడా లేక వాడి అహంకారంకోసం మాట్లాడుతున్నాడా అనేది మీరు అబ్జర్వు చేస్తే తెలిసిపోతుంది. ఎవరో ఏదో అన్నారని ఆమాట మనం అనకూడదు. వారు అన్నారు కదా మనం అంటే ఏమిపోయింది అని అలా ఇమిటేట్ చేయకూడదు, మన నోరు పాడుచేసుకోకూడదు. మనమాట సాత్వికంగా ఉండాలి. మాట సాత్వికంగా లేనప్పడు, పనిసాత్వికంగా లేనప్పడు, మన బుద్ధి సాత్వికంగా లేనప్పడు మనకు జ్ఞానం అందదు. మన తలకాయ కంటే, మన కాళ్ళకంటే, మన చేతులకంటే, మన శరీరంలో ఉన్న అన్ని ఇంద్రియాలకంటే మనకు అతి దగ్గరగా మన హృదయంలోనే నిజం ఉంది. మనకు తెలుసున్నా ఉంది, తెలియకపోయినా ఉంది. అది తెలిస్తే సుఖపడతావు, తెలియకపోతే జన్మజన్మలకు దుఃఖం నిన్ను వెంటాడుతుంది.

మమ్మల్ని ఇంటి దగ్గర ఎవరూ చూడటం లేదు అని కొంతమంది అంటారు. వారు అదృష్టవంతులు. అలా చూడకపోతే మనకు వాళ్ళమీద మమకారం పోతుంది. వారు బాగా చూస్తూ ఉంటే మనం బంధింపబడతాము. మాట్లాడితే పది నమస్కారాలు, మాట్లాడకపోతే వంద నమస్కారాలు. మీ ఇంటి దగ్గర మిమ్మల్ని ఎవరూ సరిగా చూడటంలేదు అంటే మీరు అదృష్టవంతులు ఎందుచేతనంటే వారి మీద బంధం ఏర్పడదు, మమకారం ఏర్పడదు. ఒక్కమాట మీరు జ్ఞాపకం ఉంచుకోండి, దీనిని మీ హృదయంలో దాచుకోండి. మీకు ఏ కారణం వలన దుఃఖం వస్తూ ఉన్నా, ఏ కారణం వలన అశాంతి వస్తూ ఉన్నా, ఏ కారణం వలన ఆందోళన వస్తూ ఉన్నా అక్కడ బంధం ఉంది. అయితే ఆ బంధం ఏదో మీరు చూసుకోవాలి. సత్పురుషులతో సాంగత్యం మంచిది. వారు మౌనంగానే పనిచేస్తారు. నిన్ను అనుగ్రహిస్తున్నట్లు నీ ప్రక్కన కూర్చొన్న వారికి కూడా తెలియనివ్వరు. మాటలకంటే మౌనం శక్తివంతమైనది. తెలుసున్నవారు మాట్లాడరు, మాట్లాడేవారికి ఏమీ తెలియదు. తెలుసున్నవారు నిండుకుండలా ఉంటారు. వారు ఎందుచేత మాట్లాడరు అంటే చెయ్యవలసిన

వాక్యానికి మేము చెవులు మూసుకొంటాము అంటే ఇంక మీకు ఎవరు చెపుతారు. కొత్తగా కార్లు కొనుక్కున్నవాళ్ళు చుట్టాల ఇంటికి వెళ్ళి తిరిగివస్తూ ఉంటారు. అంటే వీరు కారు కొనుక్కున్నారని వాళ్ళకి తెలియాలి. అంటే మానవస్వభావంలో అంత అల్పత్వం ఉంది. వీరికా జ్ఞానం, వీరికా శాంతి. నువ్వు కష్టపడి సాధన చేయలేకపోతే మహాత్ములతోటి, మహర్షులతోటి, సత్పురుషులతోటి సాంగత్యం చెయ్యి. మీరు డబ్బు సంపాదించుకోవటానికి అమెరికా వెళ్ళిపోతున్నారు, భూమి యొక్క అంచుల దాకా వెళ్ళిపోతున్నారు మరి సహృదయం సంపాదించటానికి ఎక్కడికి వెళుతున్నారు. కొంతమంది మాట్లాడితే చాలు మేము చాలా బిజీగా ఉన్నాము అంటారు. మరి చావు వచ్చినప్పుడు ఏమి చేస్తారు. చావు వచ్చినప్పుడు మేము బిజీగా ఉన్నాము అంటే చావు వెళ్ళిపోతుందా? చావు తప్పకొంటుందా? మరి ఆ రోజున మీరు దేనికి బిజీగా ఉన్నారు. మీకు సత్పురుషులు కనుక లభ్యమైతే వారితో సహవాసం చెయ్యండి. ఎంతమంచివాడు అయినా దుష్టసహవాసం చేస్తే వాడు పాడైపోతాడు. ఆరు నెలల సహవాసం చేస్తే వారు వీరు అవుతారు అని చెపుతారు. బ్రూటస్ చాలా మంచివాడే కాని సహవాసదోషం వలన చివరకు చెడ్డవాడు అయిపోయాడు. సహవాసదోషం వలననే నేను చిన్నప్పుడు సిగరెట్లు కాల్చటం, మాంసం తినటం నేర్చుకొన్నాను అని గాంధీగారు చెప్పారు. మీకు మంచి సహవాసం దొరకాలి అంటే మీకు ఎంతోకొంత పూర్వపుణ్యం ఉండాలి. డబ్బు సంపాదించటానికి మీరు ఎంతోదూరం వెళుతున్నారు మరి సత్పురుషుల సహవాసం కోసం మీరు చేసే కృషి ఏమిటి?

సత్పురుషుల సహవాసం మంచిది. వారు ఏమి చెప్పనక్కరలేదు, వాళ్ళ వైబ్రేషన్స్ మీ మీద పనిచేస్తాయి. మాటలతో పనిలేదు. హృదయం హృదయంతో మాట్లాడేటప్పుడు మాటలతో పని ఏముంది? మీరు ఇంటికి వెళ్ళి పరిశీలన చేసుకోండి. ఉదయం నుండి సాయంత్రం వరకు మనం ఎన్ని మాటలు మాట్లాడుతున్నాము అందులో ఎన్ని మాటలు అవసరం ఉండి మాట్లాడుతున్నాము, ఎన్ని మాటలు అవసరం లేకుండా మాట్లాడుతున్నాము అని పరిశీలన చేసుకోండి. మనం అవసరం లేని మాటలే ఎక్కువ మాట్లాడతాము. దానికి కారణం అహంకారం. నీకు అక్కడ మాట ఎందుకు వస్తోంది? అవసరం ఉంటే నువ్వు మాట్లాడవచ్చు, అవసరం లేకుండా ఎందుకు మాట్లాడుతున్నావు. అసలు ఎందుకువయ్యా



- 3 -



చిలిపితనంగా ఉంటే మీ మనస్సు హృదయంలో ఎలా ఐక్యమవుతుంది.

మీ శరీరాన్ని ఎవరైనా తిడితే మీకు కోపం వస్తుంది. మీ శరీరాన్ని మీరు తిట్టుకోగలరా? మీరు తిట్టుకోలేరు. మన శరీరమే మనకు శత్రువు. మన శత్రువు అయినా శరీరాన్ని వారు తిట్టిపెడుతూ ఉంటే మనకే మంచిదికదా, వారు మనకు ఉపకారం చేస్తున్నారు కదా మరి వారిమీద మీకు ఎందుకు కోపం వస్తోంది? మన దుఃఖానికి కారణం దేహబుద్ధి, అదే అజ్ఞానం, అదే కర్తృత్వం, అదే చిజ్జడగ్రంథి. దానిని తెంపేవాడే గురువు. జ్ఞాని కూడా పనిచేస్తాడు కాని వాడికి ఎక్కడా అనురాగం ఉండదు. జ్ఞాని అంటే చైతన్యం. జ్ఞానికి రక్తిలేదు, జ్ఞానికి విరక్తిలేదు, ఆయన ఆలా పని చేస్తూనే ఉంటాడు. సూర్యుడి దగ్గర నుండి వెలుగు వస్తూ ఉంటే, ఆ వెలుతురు అనుభవించము, మేము కళ్ళు మూసుకొంటాము అంటే ఎవరు చెపుతారు. కొంతమంది భగవాన్ దగ్గర ఆ హాలులో కూర్చుని కళ్ళు మూసుకుని ధ్యానం చేసుకొనేవారు. అప్పుడు గణపతిశాస్త్రిగారు ఒకమాట చెప్పారు. సూర్యుడు ఉజ్వలంగా ప్రకాశిస్తున్నాడు. ఆ సూర్యుడి యొక్క వెలుతురును ఎంజాయ్‌చెయ్యటం మానేసి, కిరసనాయిలు దీపాలు పెట్టుకుంటే ఇంక మీకు ఏమి చెప్పగలను అన్నారు. జ్ఞాని పని చేస్తాడు కాని ఎటాచ్‌మెంట్ ఉండదు. అయితే మీరు ఆయనను స్తోత్రం చేసినా, విమర్శించినా ఆయనకు ప్రకోపం ఉండదు. దీనికి క్రీస్తు చెప్పాడు. వారు ఏమి మాట్లాడుతున్నారో వారికి తెలియదు ఓ ప్రభువా వారిని క్షమించి ఆశీర్వదించు అన్నాడు. ఎవరైనా చెడ్డ మాటలు చెబుతూ ఉంటే మనం ఊకొట్టకూడదు. ఊకొడితే మనదే తప్పు. మీ మావగారు మంచివారు కాదు, అత్తగారు మంచివారు కాదు అని కొంతమంది కోడలుతో చెపుతూ ఉంటే ఆ కోడలు ఏమంది అంటే ఇప్పుడు మేము బాగానే ఉన్నాము. ఎందుకు మాకు అశాంతి తీసుకొనివస్తారు. ఇటువంటి చెడ్డమాటలు చెప్పటానికి అయితే మా గుమ్మంలోనికి రావద్దు అని కోడలు ఖచ్చితంగా చెప్పింది. అలా ఖచ్చితంగా చెప్పకపోతే వారు వచ్చి ఏవో చెడ్డమాటలు చెపుతూనే ఉంటారు. ఆ మాటలు వినటం వలన మన మనస్సు పొల్యూట్ అయిపోతుంది. దీనినే స్లో పోయిజనింగ్ అంటారు. అలా ఎందుకు చేస్తారు అంటే మన మధ్య పేచీలు పెట్టి వారు లాభం పొందటానికి చూస్తారు. బయట పారిశుధ్యం ఎలా అవసరమో అలాగే మన మనస్సు కూడా పరిశుద్ధంగా ఉండాలి. దీనినే

గీతలో బయట శుచి, లోపల శుచి రెండూ అవసరం అని పరమాత్మ చెప్పాడు. మీరు ఏదైనా ఉద్యోగం సంపాదించాలి అంటే కొన్ని అర్హతలు ఉండాలి. అలాగే జ్ఞానం రావటానికి ఏకాగ్రత, పవిత్రత ఇవి రెండూ ఉంటే మీకు జ్ఞానం వచ్చేస్తుంది. నువ్వు ఏదైనా పనిచేసేటప్పుడు ఓర్పుగా, నేర్పుగా పనిచేయగలిగితే అది కూడా యోగంతో సమానం అని పరమాత్మ చెప్పాడు.

సోదర మహాశయులారా మీరు అదనంగా ఏమి కష్టపడనక్కరలేదు, భోజనాలు మానేయనక్కరలేదు. మీరు నోటితో మాట్లాడేమాట, చేత్తోటి చేసే పని, మనస్సులో వచ్చే ఆలోచనలు భగవంతుడు అనుగ్రహాన్ని మీకు సంపాదించి పెట్టాలి. ఇక్కడ ఇలా మనం కూర్చుని మాట్లాడుకొంటూ ఉంటే, ఇక్కడ సత్సంగం జరుగుతూ ఉంటే మనకు దేవుని అనుగ్రహం ఉందని గుర్తు. సాధనవల్ల అనుగ్రహం రాదు. అనుగ్రహం వలన మనం సాధన చేస్తాము కాని మన తెలివితేటల వలన సాధన చేయలేము. నువ్వు ఏపాటివాడివి? నీ జీవితం ఎంత? ఈ సువిశాలమైన ప్రపంచంలో నీకు ఏదైనా ఆస్థి ఉన్నా అది ఏపాటిది? అలెగ్జాండర్ అనేక దేశాలు జయించాడు కాని చివరకు ఒట్టిచేతులతో బయటకుపోయాడు. భగవాన్ ఒకమాట చెప్పారు. ఇప్పుడు మీకు మానవదేహం వచ్చింది. రాబోయే జన్మలు ఎలా ఉంటాయో మనం చెప్పలేము. ఇప్పుడు మానవదేహం వచ్చింది కాబట్టి దానిని జాగ్రత్తగా ఉపయోగించుకొని మీ హృదయంలో ఉన్న సత్యాన్ని అనుభవంలోనికి తెచ్చుకోవటానికి ప్రయత్నం చేయండి. ప్రతీ శరీరం చనిపోతుంది. ఈ శరీరానికి మరణం రాకముందే మనం మరణంలేని స్థితిని పొందాలి. శరీరానికి మరణం వచ్చినప్పుడు మనం చనిపోతున్నాము అనుకొంటున్నాము. అంటే ఇప్పుడు మనందరం మోర్టల్స్. శరీరానికి మరణం రాకముందే మన హృదయంలో ఉన్న మరణంలేని వస్తువు మనకు అనుభవంలోనికి వస్తే అప్పుడు శరీరం మరణిస్తున్నా శరీరం పోతోందికాని నేను ఉన్నాను అని నీకు అనుభవంలోనికి వస్తుంది, అప్పుడు వాడు ఇమ్మోర్టల్ అవుతాడు. మీరు వెయ్యి ఎకరాల పొలం సంపాదించి ఇచ్చినా మీ శరీరం మరణించిన 12వ రోజు తరువాత మిమ్మల్ని మర్చిపోతారు. కలియుగంలో కృతజ్ఞత చాలా తక్కువ. అసలు కృతజ్ఞత ఎలా ఉంటుందో తెలియనివారితో సహవాసాలు చేయవద్దు అని వాల్మీకి చెప్పాడు. గాంధీగారిని కాల్చి చంపినప్పుడు ఆయన హేరామ్, హేరామ్, హేరామ్ అని మూడుసార్లు అని శరీరం విడిచిపెట్టేసారు. దీనికి రాజగోపాలాచారి ఏమన్నారు







అంటే ఇప్పటివరకు ఆయన మనలాంటివాడే. కాని శరీరాన్ని చంపినప్పుడు ఆయనకు ఆత్మారాముడు గుర్తుకువచ్చాడు. ఏ వస్తువుకైతే చావులేదో అది ఆయనకు అనుభవంలోనికి వచ్చింది. నౌ బాపూజీ బికేమ్ ఇమ్మోర్టల్ అన్నాడు. సత్యానుభవం పొందినవాడు పని చేస్తున్నా అది ఇతరుల కోసమే చేస్తాడు. అలా పనిచేయటం వలన వాడికి లాభంలేదు, నష్టం లేదు. ఎందుచేతనంటే వాడు లాభనష్టాలకు అతీతుడు, పుణ్యపాపాలకు అతీతుడు. పుణ్యం అహంకారానికే, పాపం అహంకారానికే, లాభం అహంకారానికే, నష్టం అహంకారానికే. అక్కడ వ్యక్తిభావన లేదుకదా, ఒకవేళ ఇతరులకు మంచిచేసినా దానివలన వాడికి కలిసివచ్చేది ఏమీలేదు, అది అల్టిమేట్‌స్టేట్.

మీలో ఏదైనా విశేషం ఉన్నా అది భగవంతుడు ఇచ్చినదే కాని అది మీ సొంతం మటుకు కాదు. ఇది మీరు బాగా జ్ఞాపకం పెట్టుకోండి. మీకు హృదయం యొక్క లోతులు ఉంటేనేకాని, ఆ జీవుడికి పూర్వపుణ్యం ఉంటేనేకాని ఏదోకొంత ఐశ్వర్యం, కొంత ఆరోగ్యం, కొంత ఆనందం, మధురమైన వాక్కు ఇవి రావు అని వేదం చెబుతుంది. జ్ఞాని ఏ పని చేసినా మౌనంగా చేసుకొనిపోతాడు. ఆయనకు పబ్లిసిటీ అక్కరలేదు ఎందుచేతనంటే ఆయనకు ఇతరులు లేరు. అయితే నీకు శాంతి లేనప్పుడు, నీకు జ్ఞానం లేనప్పుడు ఎదుటి వారిలో ఉన్నా అది నువ్వు గుర్తించలేవు. నీలో లేనప్పుడు అది ఎదుటివాడిలో ఉన్నా నీ కళ్ళకు కనబడదు, నీ చెవులకు వినబడదు. మనకు యోగ్యతకి మించి, అర్హతకు మించి ఏమీ రాదు. బంగారపు కొండమీద దొర్లినా భగవంతుడు మన కోటా ఏదో మనకు ఇస్తాడు కాని మన యోగ్యతకి మించి, అర్హతకి మించి మనం ఏమీ పొందలేము. అయితే మీ కోరికలు ఏమైనా ఉంటే ఫలిస్తాయి. ఆ ఫలితం మీరు అనుభవిస్తారు, కాలప్రవాహంలో కొట్టుకొని పోతుంది.

కొంతమందికి ఆస్తులు లేకపోయినా, పైసాలు లేకపోయినా వారి హృదయంలో దరిద్రం ఉండదు. ఇంట్లో దరిద్రం ఉందని హృదయంలో దరిద్రంగా ఉండరు. హృదయంలో ఐశ్వర్యవంతులుగా ఉంటారు. వారు భగవంతుడి యొక్క అనుగ్రహానికి పాత్రులవుతారు. మీరు తొంబై రకాలుగా అనుకొన్నా మీ హృదయంలో ఏ నేను అయితే నిజంగా ఉందో ఆ నేను నేనై ఉన్నాను. వండర్‌ఫుల్ ఎక్స్‌ప్రెషన్. చెవులు ఉన్నవారు అందరూ వినండి. భగవంతుడి

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| ఆగష్టు | 26 | జిన్నూరు శ్రీ రమణ క్షేత్రం |
| సెప్టెంబర్ | 06 | హైదరాబాద్ లక్ష్మి జయంతి, జిన్నూరు శ్రీ రమణ క్షేత్రం |

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**

## సజ్జన సాంగత్యం

ఈ జగత్తులో దుర్లభమైనవి, కేవలం పరమాత్మ అనుగ్రహం వల్లనే ప్రాప్తించేవి మూడు, అవి మానవుడిగా జన్మించడం, మోక్షకాంక్ష కలిగి యుండడం మరియు సజ్జన సాంగత్యం. మనకు అనేక జన్మల పుణ్యబలం ఉంటేనేకాని సత్పురుషులు లభించరు, ఒకవేళ లభించినా వారి విలువ మనకు తెలియదు సరికదా, వారితో సహవాసం చెయ్యాలని అనిపించదు. మనలోని చిత్తమాలిన్యమే సజ్జన సాంగత్యం యొక్క విలువ తెలియకపోవడానికి కారణం. సత్పురుషుల సన్నిధి పవిత్రతకు పెన్నిధి, మన మనస్సు పవిత్రమవుతుంది. సజ్జనసాంగత్యం వల్ల మనకు ఊహించని శక్తి కలిగి, మనస్సు అంతర్ముఖమవుతుంది. అనేక గంటల సాధన, జపధ్యానాదుల వల్ల ఎలాంటి శక్తి కలుగుతుందో, అదేశక్తి కొద్ది నిమిషములు సత్పురుషుల సమక్షంలో ఉండడం వల్ల కలుగుతుంది. సత్పురుషుల సమక్షం సహజంగా వీచే చల్లనిగాలి వంటిది. హృదయంలో ఉన్న సద్వస్తువును తానుగా అనుభవైకవేద్యం చేసుకొనుటకు సత్పురుషులు సహకరిస్తారు. సజ్జనసాంగత్యం వల్ల వినయము, ఓర్పు, సత్వగుణం అలవడి కోర్కెలను, అహంభావనను జయించగలుగుతారు. సత్పురుషుల సహవాసం వల్ల సత్యాన్వేషణ బుద్ధి కలిగి, మనస్సు నిర్మలమై, బాహ్యదృష్టి తగ్గి, లోచూపు కలుగుతుంది. సత్పురుషుల వైభవం అట్టిది, కావున మనము సజ్జనసాంగత్యం విడిచిపెట్టకూడదు. సజ్జనసాంగత్యం మహిమ మరియు దాని ఫలితం గురించి అనాదిగా అనేకమంది మహాత్ములు నొక్కివక్కాణిస్తూనే ఉన్నారు. శ్రీరాముడు తన అరణ్యవాసకాలంలో అనేకమంది మహర్షులను, సత్పురుషులను తానే స్వయంగా వెళ్ళి దర్శించుకున్నాడు. సత్పురుషులను గౌరవించడం నేర్చుకోవాలి, తద్వారా మనం ఆధ్యాత్మిక ఉన్నతిని పొందుతాం. సత్పురుషుల సాంగత్యం వల్ల మనకు వివేక, వైరాగ్యములు పెరిగిమోక్షంవైపు ప్రయాణం తేలిక అవుతుంది. సజ్జన సాంగత్యం వల్ల మనోచాపల్యం తగ్గి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సజ్జన సాంగత్యం అలవడాలంటే ముందుగా దాని రుచి మనకు తెలియాలి.

**- చావలి సూర్యనారాయణమూర్తి, అమలాపురం, సెల్ : 9963195064**

## సహనం లేని మనిషి నూనెలేని దీపం లాంటివాడు. జీవితం అంతా కటిక చీకటే.

మనకు ఇష్టమైనది మనకు లేనప్పుడు మనకు ఉన్నదాన్నే మనం ఇష్టపడాలి. జీవిత భారాన్ని ఆనందంగా భరించటమే సహనం. వేమన "బహుకావ్యములను బరికించవచ్చు, బహుళ శబ్ద వచనము పలుకవచ్చు, సహనమొక్కటబ్బుటచాల కష్టంబురా" అన్నారు. సగటు మనిషి ఒకసారి కొన్ని క్షణాలు శుద్ధంగా ఉండవచ్చు, మళ్ళీ అసహనంతో దిగజారటానికి మనస్సు తప్పదారులు పట్టటానికి నిరంతరం సిద్ధంగా ఉంటుంది. మనం గాలిలోకి ఎగరవచ్చు కొన్ని సెకనులు ఉంటాము. భూ ఆకర్షణ క్రిందికి లాగేస్తుంది. ఈ భూమి మీదకు మనం కొత్తగా రాలేదు. ఎన్నో జన్మల సంస్కారములను మనలో పాతిపెట్టుకొన్నాము. అవి మనకు తెలియకపోవచ్చు. ప్రమాదకరమైన దారుల్లో మనం తిరుగుతున్నాము. దోపిడికి లోను కావలసి ఉంది. మన కామ, క్రోధ, లోభాలు, అసూయ ద్వేషాలలో మనం జాగరూకత లేకపోతే మన సహనాన్ని ఈ దొంగలు దొంగిలించుకుపోతారు. పతనమౌతాము. భోగలాలత మనలను ఎంత దిగజార్చిందో వెనుకకు తిరిగి తెలుసుకొని లెంపలేసుకొని దైవం మీద ఒట్టు పెట్టుకొన్నా చేయకుండా ఆగిపోవటం మానటంలేదు. మళ్ళీ మళ్ళీ వాగ్దానాలు చేస్తూ మరిచిపోతాము. ఒక్క నిమిషం కోపం కలిగిన పాపానికి ఎంతో పశ్చాత్తాపం పడవలసి వస్తుంది. ఒక్క నిమిషం శృంగారానికి ఎన్నోరోజులు అపరాధభావాన్ని మోసుకొని తిరగవలసి వస్తుంది. దాని వల్ల ఏ లాభంలేదు, ఎరుక గల వాడు స్మృతిలోనే ప్రవర్తిస్తూ పోతాడు. ఆతని ప్రవర్తన పరిపూర్ణమైనది. పశ్చాత్తాపానికి తావులేదు అది కర్మబంధంగా మారదు. నీటిమీద రాతలా మారిపోతుంది. సామాన్య మనిషి ఎవరికైనా ప్రతిక్రియగా ఏ హాని ఎవరికి కలిగించినా ఆతని తరపున సృష్టి పగ తీర్చుకొంటుంది. గాలికి ఎదురుగా దుమ్ము వేస్తే మన ముఖానికే చేరుతుంది. హానికారకుడు సహనం చచ్చి దుఃఖాన్ని అనుభవిస్తాడు. ఉనికి ఖచ్చితమైన న్యాయాన్ని పరిపాలిస్తుంది. మనం మహాత్ములకు వారి అంతే వాసులకు చేసే అపకారం వెయ్యింతలై మనలను దుఃఖిపెడుతుంది. మన విత్తిన బీజాలే మన పంట మన నోటికి చేరి మనం తినవలసి వస్తుంది. ఏసు "ముళ్ళ పొదలు నాటి ద్రాక్ష పళ్ళు కావాలి అనుకొంటే వెర్రి ఎంత చేసామో అంతా అనుభవించాలి" అన్నారు. ఇది సనాతన ధర్మం. దాన్ని శాంతంగా సహనంగా కర్మ ఫలాలను అనుభవించాలి. సత్యజీవనంలో సహనంగా జీవిస్తే దేన్నైనా నేర్చుకొనే వీలుంటుంది. శారదామాత అంతిమ సమయంలో "సహనం - సహనం - సహనం" అని బోధించారు. ఇతరులు మనలను ఎందుకు నిందించారో పరిశీలించాలి. కేవలం అసూయత స్వార్థం అయితే దాన్ని వదిలేయాలి. మన అహంకారాన్ని ప్రక్కనపెట్టి, మనలో ఏదో ఒక నిగూఢ లక్షణం వాళ్ళను ప్రేరేపించేదిగా ఉందని మనం దాన్ని గుర్తించలేనిదిగా ఉందని అంగీకరించాలి. అన్ని సంఘటనలు కారణం లేకుండా ఉండవు. విషయాలు అన్ని మనం అనుకోవడాన్నిబట్టి మన అనుకూలాన్నిబట్టి ఉండవు. ప్రకృతి ధర్మాన్ని బట్టి జరుగుతాయి. వాటి స్పృహ ఎరుక మనకు ఉంటే మనం స్వచ్ఛంగా, స్వేచ్ఛగా అసహనానికి తావు లేకుండా స్పష్టంగా, సుఖంగా ఉంటాము. ఈ "క్లూ" మనకు అవగాహన కావాలి. అంతే.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్ధవరం, సెల్ : 9491968966**